మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :176 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 24-11-2024 పేజీలు :4 వెల : 2రూ

## సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు.. కొడంగల్‌లో ఫార్మా సిటీ ఏర్పాటు చేయడం లేదని, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాలుష్యరహిత పరిశ్రమలే ఏర్పాటు చేస్తామని, నియోజకవర్గ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్మికులు, యువత, మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించడం తన ప్రభుత్వం దృష్టి, లక్ష్యమని ముఖ్యమంత్రి తెలిపారు. భూసేకరణ పరిహారాన్ని పెంచడంపై ప్రభుత్వం సానుకూలంగా ఆలోచిస్తుందని హామీ ఇచ్చారు. సొంత నియోజకవర్గ ప్రజలకు తాను ఎలాంటి ఇబ్బంది కలగనివ్వనని.. కొడంగల్ అభివృద్ధి తన బాధ్యత అంటూ సీఎం రేవంత్ స్పష్టం చేశారు. పరిశ్రమల వల్ల కాలుష్యం లేకుండా తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు ఉంటాయని ఆయన తెలిపారు. వామపక్ష నాయకులతో సమావేశం

కాగా.. లగచర్ల ఘటనపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, సీపీఎం నేత తమ్మినేని వీరభద్రం నేతృత్వంలోని వామపక్ష నేతల ప్రతినిధి బృందం శనివారం సీఎం రేవంత్ రెడ్డిని కలిసింది. లగచర్ల ఘటనపై వినతిపత్రం అందజేసి, అమాయక రైతులపై ఉన్న కేసులను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. నవంబర్ 21వ తేదీన లగచర్లలో పర్యటించామని.. అక్కడి పరిస్థితిని తెలుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, కుట్ర చేసేవారిని వదిలిపెట్టమన్నారు. రైతుల సమస్యల్ని తీర్చడంపై దృష్టి పెడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తన నియోజకవర్గ ప్రజలకు వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఇండస్ట్రియల్ కారిడార్ ద్వారా యువతకు ఉపాధి కల్పించడమే ముఖ్య లక్ష్యమని అభివృద్ధి కోసం ఎప్పుడూ ఆ కృషి చేస్తానని చెప్పారు. ఈ ప్రకటనతో కొడంగల్‌లో పరిశ్రమల ఏర్పాటు, అభివృద్ధి పనులపై స్పష్టత వచ్చింది. అధికారిక ప్రకటనలతో భవిష్యత్తు దిశగా ప్రణాళికలు రూపొందించనున్నట్లు తెలుస్తోంది.

## పోటీ చేసిన ఫస్ట్ టైమే ప్రియాంక రికార్డ్..

**నమస్తే హైదరాబాద్ :** రెండు దశాబ్దాల క్రితం గాంధీ %-% నెహ్రూ కుటుంబం వారసురాలిగా రాజకీయాల్లోకి వచ్చిన ప్రియాంక గాంధీ.. తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దిగి, రికార్డు సృష్టించారు. కేరళలోని వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో సమీప అభ్యర్థిపై 3.94 లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యంతో ఘన విజయం సాధించారు. తన సోదరుడు రాహుల్ గాంధీ రాజీనామా చేసిన స్థానంలో పోటీ చేసి విజయాన్ని నమోదు చేసుకున్నారు. రాహుల్ సాధించిన 3.64 లక్షల ఓట్ల మెజార్టీని దాటేసి రికార్డ్ సృష్టించారు. 'ప్రజా ప్రతినిధిగా ఈ ప్రయాణం కొత్తేమో కానీ.. ప్రజల తరఫున పోరాటం కొత్త కాదు అంటూ జనంలోకి దూసుకెళ్లారు ప్రియాంక. 30 ఏళ్లు గృహిణిగా పిల్లల సంరక్షణ, కుటుంబ బాధ్యతల విషయంలో ఏమాత్రం వెనకడుగు వేయని ప్రియాంక, తాజాగా ప్రజా సమస్యలపైనా పోరాడేందుకు సిద్ధమయ్యారు. "నేనో ఫైటర్.. మీ తరఫున బలమైన గొంతుకనవుతా.." అని ఆమె చేసిన వ్యాఖ్యలే ప్రజలను ఆమె దగ్గరకు చేర్చాయి. ప్రియాంక గాంధీ నెహ్రూ-గాంధీ కుటుంబంలో రాజకీయాల్లోకి వచ్చిన 10వ సభ్యురాలు. పార్లమెంటుకు చేరిన ప్రియాంక కంటే ముందు గాంధీ కుటుంబం నుంచి జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, ఫిరోజ్ గాంధీ, సంజయ్ గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, మేనకా గాంధీ, వరుణ్ గాంధీ, రాహుల్ గాంధీలు రాజకీయాల్లోకి వచ్చారు. ప్రియాంక గాంధీ ఇప్పుడు తన రాజకీయాలను దేశంలోని దక్షిణ ప్రాంతం నుండి ప్రారంభించడం విశేషం. ప్రియాంక గాంధీకి రాజకీయ జీవితంలో ఇది మొదటి ఎన్నిక. ఇక్కడ ఆమె సీనియర్ సిపిఐ నాయకుడు సత్యన్ మొకేరి, బీజేపీకి చెందిన నవ్య హరిదాస్‌పై పోటీ చేశారు. తన సోదరుడు రాహుల్‌గాంధీలా ప్రియాంక గాంధీ ఘనవిజయాన్ని పునరావృతం చేయగలదా అనే దానిపైనే అందరి దృష్టి నెలకొంది. అయితే 2019 ఎన్నికల్లో రాహుల్ గాంధీ 4,31,770 ఓట్లతో, 2024 సాధారణ ఎన్నికల్లో 3,64,422 ఓట్లతో గెలుపొందారు.



రాహుల్ గాంధీ అమేథీ నుంచి ఎంపీగా కొనసాగాలని నిర్ణయించుకోవడంతో ఈ ఏడాది ప్రారంభంలో వయనాడ్ సీటును ఖాళీ చేశారు. దీంతో జరిగిన ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ బరిలోకి దిగి చరిత్ర సృష్టించారు.

## నీలోఫర్ ఆస్పత్రిలో చిన్నారి కిడ్నాప్ కలకలం..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: నీలోఫర్ ఆస్పత్రిలో నెల రోజుల పసికందును గుర్తుతెలియని మహిళ కిడ్నాప్ చేయడం కలకలం సృష్టిస్తోంది. జహీరాబాద్‌కు చెందిన హసీనా బేగం, గఫర్ దంపతులకు నెల రోజుల కిందట బాబు జన్మించాడు. చిన్నారి అనారోగ్యానికి గురి కావడంతో తల్లి, అమ్మమ్మ వైద్యం కోసం నీలోఫర్ ఆస్పత్రికి తీసుకువచ్చారు. అయితే చికిత్స కోసం ఎదురుచూస్తున్న వారికి ఆస్పత్రి సిబ్బందినని చెప్పిన ఓ గుర్తుతెలియని మహిళ.. వారి వద్ద నుంచి చిన్నారిని తీసుకుని వెళ్లిపోయింది. అయితే ఎంతకీ ఆమె రాకపోవడంతో వారిద్దరూ ఆస్పత్రి మొత్తం వెతికారు. అయినప్పటికీ మహిళ, చిన్నారి జాడ ఎక్కడా కనిపించలేదు. దీంతో కంగారు పడిన బాధితులు విషయాన్ని ఆస్పత్రి సిబ్బందికి తెలియజేశారు. అందరూ కలిసి వెతికినా చిన్నారి జాడ మాత్రం తెలియరాలేదు. దీంతో బాలుడు కిడ్నాప్‌కు గురయ్యాడని అర్థం చేసుకున్న బాధిత కుటుంబ సభ్యులు నాంపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆస్పత్రి వద్ద సీసీ కెమెరాలను పరిశీలించేందుకు చర్యలు చేపట్టారు.

## కేటీఆర్‌పై క్రిమినల్ పిటిషన్ దాఖలు..


**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై హైదరాబాద్ నాంపల్లి స్పెషల్ కోర్టులో క్రిమినల్ పిటిషన్ దాఖలైంది. కేటీఆర్‌పై వ్యాపారవేత్త సూదిని సృజన్ రెడ్డి క్రిమినల్ పిటిషన్ ఫైల్ చేశారు. అమృత్ టెండర్లపై నిరాధారమైన ఆరోపణలు చేస్తుండడంతో తాను కోర్టుకెక్కినట్లు సృజన్ రెడ్డి తెలిపారు. అమృత్ టెండర్ల విషయంలో ప్రజలను తప్పుదారి పట్టించేలా ఎమ్మెల్యే కేటీఆర్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ సృజన్ రెడ్డి పిటిషన్ వేశారు. 2011లో శోధ కన్‌స్ట్రక్షన్స్ ప్రారంభమయ్యిందని, ఆ కంపెనీకి ఎండీగా కందాల దీప్తిరెడ్డి వ్యవరిస్తున్నారని ఆయన 2లో

## కాంగ్రెస్ ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టారు.



**నమస్తే హైదరాబాద్ :** దేశ రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపబోతోంది మహారాష్ట్ర ఫలితం. మరాఠా రాజకీయాన్ని మార్చేసిన బీజేపీ ఇక స్పీడ్ పెంచబోతోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలపై గట్టిగా గురిపెట్టబోతోంది. వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశగా అడుగులేసేందుకు కమలదళం సిద్ధమవుతోంది. దేశమంతా కాషాయజెండా ఎగరాలన్న బీజేపీ లక్ష్యానికి.. బలం చేకూర్చింది మహారాష్ట్ర ఫలితం. ఢిల్లీ బీజేపీ కార్యాలయంలో విజయోత్సవాలు నిర్వహించారు. ఇందులో ప్రధాని నరేంద్ర మోడీతో పాటు అమిత్‌షా, నడ్డా, రాజ్‌నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడారు. కాంగ్రెస్ నేతలారా చెవులు రిక్కించి వినండి అంటూ మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో ఏశక్తీ ఆర్టికల్ 370ని మళ్లీ తీసుకురాలేదని, దేశంలో ఒకే రాజ్యాంగం ఉందని, అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఒక్కటే అని అన్నారు. రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అవమానించాలని చూసిందని, రెండు రాజ్యాంగాలు ఉండాలన్న కాంగ్రెస్ ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టారని వ్యాఖ్యానించారు. పొరుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ హామీలు అమలుచేయలేదని, అందుకే జనం కాంగ్రెస్‌కు ఓటు వేయలేదని ఆరోపించారు. మహారాష్ట్రలో విభజనవాదులు ఘోర పరాజయం పాలయ్యారని, కుటుంబ రాజకీయాలు ఓడిపోయాయని విమర్శించారు. అభివృద్ధి, సుపరిపాలన గెలిచాయి.. వికసిత్ భారత్ సంకల్పాన్ని బలోపేతం చేయాలని అన్నారు. యూపీ, ఉత్తరాఖండ్, రాజస్థాన్‌లో బీజేపీకి బలం చేకూరిందని, షిండే, ఫడ్నవీస్, అజిత్‌పవార్‌కు మోడీ అభినందనలు తెలియజేశారు. 50 ఏళ్ల తర్వాత ఇది అతి పెద్ద విజయం అంటూ మోడీ వ్యాఖ్యానించారు. సీఎంలను తీసుకొచ్చి ప్రచారం చేసినా ప్రజలు నమ్మలేదని, కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ పరాన్నజీవిగా మారిందని, ఏపీ, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం, హర్యానాతో పాటు.. మహారాష్ట్రలో కాంగ్రెస్ ఖాతా ఖాళీ అయ్యిందని వ్యాఖ్యానించారు.

## మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికలపై హరీశ్ రావు ఫస్ట్ రియాక్షన్..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని బీఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఐదు గ్యారంటీల పేరిట కాంగ్రెస్ చేసిన గారడీని ఆ రాష్ట్ర ప్రజలు నమ్మలేదని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ మోసాలను మహారాష్ట్ర ప్రజలు గుర్తించారని ఈ ఎన్నికల ద్వారా తేలిందని మాజీ మంత్రి అన్నారు. మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికలపై ఎక్స్ వేదికగా హరీశ్ రావు తొలిసారి స్పందించారు. తెలంగాణలో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ. 2,500 ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని హరీశ్ రావు అన్నారు. ఇక్కడ పథకాలు అమలు చేయకుండా మహారాష్ట్రలో రూ. 3వేలు ఇస్తామనడాన్ని ఆ రాష్ట్ర ప్రజలు గమనించారని ఆయన చెప్పుకొచ్చారు. రైతు భరోసా ఎగ్గొట్టారని, ఆసరా ఫించన్లను సైతం పక్కన పెట్టేశారని ఆయన చెప్పారు. రైతు రుణమాఫీ ఏడాది గడుస్తున్నా పూర్తి చేయకపోవడం వంటి అంశాలను మహా ప్రజలు గమనించారని ఆయన తెలిపారు. ఈ అంశాలన్నీ మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్‌పై తీవ్ర ప్రభావం చూపెట్టాయని హరీశ్ రావు అన్నారు. తెలంగాణ ప్రజలు ముంబయి, షోలాపూర్, పూణే, నాందేడ్ వంటి ప్రాంతాల్లో అత్యధికంగా నివసిస్తున్నారని, కాంగ్రెస్ మోసాలు విరివిగా మహారాష్ట్రలో ప్రచారం అయ్యాయని హరీశ్ రావు అన్నారు. ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న తెలంగాణ వాసులు కాంగ్రెస్ అబద్ధపు హామీలపై అక్కడ ప్రచారం చేశారని చెప్పారు. అందుకే కాంగ్రెస్ పార్టీ ఘోర ఓటమిని చవిచూసిందని హరీశ్ రావు చెప్పుకొచ్చారు. అలాగే జార?ండ్ ఎన్నికలపైనా మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు. జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్?పై బీజేపీ పార్టీ అక్రమ కేసులు పెట్టిందని, ఆయన్ని అరెస్టు చేసిందని హరీశ్ రావు మండిపడ్డారు. అలాగే హేమంత్ సోరెన్ పార్టీని సైతం చీల్చేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. దీన్ని గమనించిన జార?ండ్ ప్రజలు ఎన్నికల్లో బీజేపీని ఓడించారని ఆయన చెప్పారు. బీజేపీ కక్షసాధింపు విధానాలని ప్రజలు హర్షించడం లేదని తేలిపోయిందని అన్నారు. విజయం సాధించిన హేమంత్ సోరెన్‌కు ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు హరీశ్ రావు చెప్పారు.

# కేటీఆర్‌పై క్రిమినల్ పిటిషన్ దాఖలు..

తెలిపారు. ఆ సంస్థలో తనకు ఎటువంటి షేర్లు లేవని చెప్పారు. కనీసం తాను కంపెనీ డైరెక్టర్ కూడా కాదని స్పష్టం చేశారు. అయితే శోధ కన్‌స్ట్రక్షన్స్‌తో తనను లింక్ చేస్తూ కేటీఆర్ అందర్నీ తప్పుదారి పట్టిస్తున్నారంటూ సృజన్ రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు. అమృత్-2లో ప్యాకేజీ-1 కాంట్రాక్ట్‌ను ఏఎమ్ఆర్-శోధ-ఐహెచ్‌పీ జాయింట్ వెంచర్ కింద దక్కించుకున్నారని ఆయన తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన కొండల్ రెడ్డి



పోచారం నవంబర్ 23 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘాట్ కేసర్ మండలం, పోచారం మున్సిపల్ కార్యలయం లో ముఖ్యమంత్రి సహాయ నిధుల చెక్కులను, పంపిణీ చేసిన పోచారం మున్సిపల్ చైర్మన్ బాయపల్లి కొండల్ రెడ్డి, చెక్కులు పొందినవారు ఎడ్ల చిన్న 19,500 రూపాయలు, కొలగని విఘ్నేష్ 12,500 రూపాయల చెక్కులను పంపిణీ చేసరు.ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం అని, ప్రతి ఒక్కరు దీనిని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నల్లా వెల్ళి శేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో విద్యుత్ దీపాలను వేయించిన ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్



ఘట్ కేసర్ నవంబర్ 23 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా విలీనమైన గ్రామాలు ఘనపూర్, ఔషపూర్, అంకుశపూర్ గ్రామాల్లో తన సొంత ఖర్చులతో విద్యుత్ దీపాలను వేయిచిన ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్. ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ గత కొంతకాలంగా విలీనమైన గ్రామంలలో విద్యుత్ సరఫరా ఆగిపోవడం, వోల్టేజ్ సమస్య వలన కొన్ని లైట్లు కాలిపోయినవి, ఈరోజు వాటి స్థానంలో న సొంత ఖర్చులతో 54 నూతన విధి దీపాలను ఏర్పాటు చేయడం జరిగింది, రానున్న రోజుల్లో అన్ని విద్యుత్ దీపాలను మార్చుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ మాజీ సర్పంచ్ రూప్ సింగ్ నాయక్, బద్దం గోపాల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పరమేష్ గౌడ్, ఘట్కేసర్ మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవరెడ్డి, నరసింహ, ఔషపూర్ నాయకులు కందుకట్ల మాధవరెడ్డి, వామన రెడ్డి, సల్మాన్, తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి-పర్వతాపూర్ రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం

### రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్లు సుభాష్ నాయక్,బండారి మంజుల రవీందర్

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి – పర్వతాపూర్ ప్రధాన రహదారి వరద నీటి కారణంగా గుంతలు పడి గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో శాశ్వత పరిష్కారం కోసం 2వ డివిజన్ కార్పొరేటర్ సుభాష్ నాయక్,15వ డివిజన్ కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్ చేస్తున్న కృషి నేడు ఫలించింది.సమగ్ర కుటుంబ సర్వే కారణంగా పనుల్లో జాప్యం జరిగిన ఎట్టకేలకు శనివారం గ్రీన్ ల్యాండ్ కాలనీ కమాన్ నుండి పంచవటి కాలనీ రోడ్ నెంబర్ 2 వరకు రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా కార్పొరేటర్ సుభాష్ నాయక్ మాట్లాడుతూ మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ సహకారంతో రెండో డివిజన్ ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తున్నాను అని,డివిజన్ అభివృద్ధి,ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కృషి చేస్తున్నామని,కొందరు అత్యుత్సాహంతో అసత్యాలు ప్రచారం చేస్తున్నారని వారికి ఈ రోడ్డు పనులు చెంప పెట్టుల బుద్ధి చెప్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి రవీందర్,జయేందర్,బలరాం, గ్రీన్ ల్యాండ్ కాలనీ అధ్యక్షులు ఆర్ పాపయ్య, సుకురు,సౌత్ పంచవటి కాలనీ అధ్యక్షులు నరసింహారావు, నాగేశ్వరరావు,పంచవటి కాలనీ మాజీ అధ్యక్షులు వరికుల శ్రీనివాస్, వివిధ కాలనీల నాయకులు





తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు పంపించాలి -జిల్లా వ్యవసాయ అధికారి జి.శ్రీధర్ రెడ్డి



నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 23) కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు పంపించాలని జిల్లా వ్యవసాయ అధికారి జి. శ్రీధర్ రెడ్డి ఆదేశించారు. నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వారు అక్కడే ఉన్న రైతుల తోటి కొనుగోలు విషయము గురించి అదేవిధంగా మ్యాచర్ పరిశీలించారు. కొనుగోలు చేసి బస్తాలు కుట్టే సందర్భంలో ట్యాగ్ కూడా ఉండాలని,సన్నధాన్యానికి ఎస్ అనే సింబల్ బస్తాలపై కూడా ఉండాలని సూచించారు. అదేవిధంగా రైతులకు 48 గంటల్లోగా ధాన్యం మద్దతు ధర వస్తుందని వారి ఖాతాలలో జమవుతున్నాయని తెలిపారు. సన్నధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు బోనస్ కూడా వెంటవెంటనే వేస్తున్నామని తెలిపారు. అనంతరం మండల పరిధిలోని పలు ఎరువులు, ఫెర్టిలైజరు దుకాణాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ సంచాలకులు బాలకృష్ణ,నాగారం మండల వ్యవసాయ అధికారి కృష్ణ కాంత్ ఏఈఓలు శీను, శ్వేత నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు.

## స్వీటు పంపిణీ చేస్తున్న బిజెపి నాయకులు

కాజిపేట్ నవంబర్ 23 నమస్తే హైదరాబాద్ కాజీపేట చౌరస్తాలో 62వ డివిజన్ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ భగవాన్ ఆధ్వర్యంలో మహారాష్ట్రలో ఎన్డీఏ గెలుపు కాజీపేటలో స్వీట్లు సంబరాలు జరుపుకున్న బిజెపి నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర నర్సింగ్ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి చాంద్ పాషా ఓ బి సి మోర్చా జిల్లా ఉ పాధ్యక్షులు పెసరి తిలక్ దళిత మోర్చా జిల్లా ఉ పాధ్యక్షులు కోవెల జీవన్ ప్రకాష్ మేకల శ్రావణ్ కరుణాకర్ సుంచు ప్రశాంత్ గడ్డం సతీష్ టైలర్ సారంగం సంపత్ శ్రీనివాస్ వెంకట స్వామి రామ్ లీలా శీను గణేష్ రమేష్ పాల్గొన్నారు



# పిత్రుదేవతల ఆశీస్సులు కోరడమే ఆకాశదీపం యొక్క ముఖ్య సారాంశం

### వరంగల్ శృంగేరి ఆస్థాన ప్రవచకులు శ్రీ అన్నావజ్జల సోమశేఖర శర్మ

కాజిపేట్ నవంబర్ 23 నమస్తే హైదరాబాద్ హనుమకొండ జిల్లా కాజీపేట శ్వేతార్కగణపతి క్షేత్రంలో కార్తీక దీపోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన వరంగల్ శృంగేరి శంకరమఠ ఆస్థాన ప్రవచకులు బ్రహ్మశ్రీ అన్నావజ్జల సోమశేఖర శర్మ మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన కార్తీకమాసంలో ఒక దీపం వెలిగించడం వలన మన జీవితంలోని కలిగే ఎన్నో ఒడిదుడుకులను సుఖదుఃఖాల నుండి హరిహరాదుల యొక్క అనుగ్రహాన్ని పొందుతూ మోక్షాన్ని పొందేటువంటి దివ్య మాసం ఈ కార్తీక మాసం.. ప్రతి ఒక్కరు కూడా ఈ కార్తిక మాసంలో దీప జ్యోతులను వెలిగించడంతోపాటు దేవాలయాల్లో



నిర్వహించే ఆకాశదీపంలో కూడా తప్పనిసరిగా నూనె పోసుకుని ఆకాశ దీపానికి నమస్కారం చేసుకోవడం వలన పితృదేవతల ఆశీస్సులు పొందడంతో పాటు హరిహరాదుల అనుగ్రహాన్ని కూడా పొందుతూ మనం తెలిసి తెలియక చేసిన పాపాల నుండి మోక్షాన్ని పొందగలమని తెలిపారు.. కాజీపేట శ్వేతార్కగణపతి క్షేత్రంలో ఎన్నో వైవిద్య భరితమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక చింతనను భక్తులకు చేరవేర్చాలని దేవాలయ వ్యవస్థాపకులు సాక్షాత్ గణపతి స్వరూపులు బ్రహ్మశ్రీ అయినవోలు అనంతమల్లయ్య సిద్ధాంతి గారి కృషి పట్టుదల చూపిన మార్గాన్ని అనుసరిస్తున్న వారి పుత్రును అభినందిస్తున్నానని.. ఈ ఆలయంలో చేసే ప్రతీ కార్యక్రమం కూడా ఎంతో ఆనందదాయకంగా కనుల విందుగా మానసిక ప్రశాంతతను కలిగిస్తుందని వారు తెలిపారు. అంతకుముందు కార్తీక దీపోత్సవ వేడుకల సందర్భంగా సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.. దేవాలయ నిర్వాహకులు పెనుగోలు రాధాకృష్ణశర్మ అయినవోలు సాయి కృష్ణ శర్మలు మరియు దేవాలయ కార్యకర్తలు ప్రవచనాకర్త శ్రీ శ్వేతార్క గణపతి స్వామి వారి చిత్రపటం శాలువాతో సత్కరించడం జరిగింది.

# భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 99 వ జన్మదిన వేడుకలు...



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ లో భగవాన్ శ్రీ సత్య సాయి మందిరంలో శ్రీ సత్య సాయి సేవా సమితి ట్రస్ట్ సభ్యులు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 99 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మహా నారాయణ సేవ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర్ ,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి,కొండాపూర్ డివిజన్ లలో సమస్యలను పరిష్కరించాలి ....



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : నియోజకవర్గ పరిధిలోని కొండాపూర్ డివిజన్, శేరిలింగంపల్లి డివిజన్ లలో రోడ్లు, డ్రైనేజీ సరిగా లేక, అక్రమ కట్టడాల వలన ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు రోడ్లు వేయకుండా అడ్డుకుంటున్నారని, కొన్ని డివిజన్ల రోడ్లు చాలా వరకు పాడైపోయాయని అలాంటి కాలనీలలో రోడ్లు వేయాలని, రోడ్లపై, ఖాళీ స్థలాలలో అక్రమంగా పుట్టుకొస్తున్న వ్యాపార సముదాయాలను అరికట్టాలని, అలాగే అక్రమంగా అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భవనాలు కట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. జోనల్ కమిషనర్ స్పందిస్తూ తక్షణమే తగిన చర్యలు తీసుకుంటామని, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, డివిజన్ అధ్యక్షుడు ఆంజనేయులు సాగర్, సీనియర్ నాయకులు వసంత్ కుమార్ యాదవ్, రాజేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి కేంద్రానికి తిరిగి వచ్చిన ధాన్యపు లారీ

**అన్నారం కొనుగోలు కేంద్రంలో... కౌలు రైతు గోస**
**ఐకెపి యాజమాన్య నిర్లక్ష్యంతో.. రైతుల కష్టాలు**
**కింటాకు 7 కిలోలు అనే సరికి.. కౌలు రైతు పెట్రోల్ తో ఆత్మహత్యాయత్నం**
**తహాశీల్దార్ దయానంద్ చొరవతో తిరిగి వేరే మిల్లుకు పంపిణీ**



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 23: సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామ ఐకెపి సెంటర్లో ఈనెల 17న చౌళ్ల తండాకు చెందిన గుగులోత్ కిమా నాయక్ కు చెందిన 425 బస్తాలు మరియు పూసపెల్లి శ్రీనివాస్ కు చెందిన 260 బస్తాలు మొత్తం 685 బస్తాలు కోదాడలోని వెంకటరమణ రైస్ మిల్ కు ధాన్యం పంపగా ధాన్యం రంగు మారిందని చెబుతూ కింటాకు 3 కిలోల చొప్పున కటింగ్ చేస్తానని మాయమాటలు చెప్పి రైస్ మిల్లు ఓనరు 6 రోజులపాటు, లారీని రైస్ మిల్లులో ఉంచుకొని, క్వింటాకు 7 కిలోలు కటింగ్ అయితేనే ధాన్యము దింపుకుంటానని చివరకు శనివారం తిరిగి ధాన్యపు లారీని తిరిగి పంపించిన సంఘటన అన్నారం గ్రామం లో చోటు చేసుకుంది. దీనితో కోపద్రిక్తులైన కిమా నాయక్ పెట్రోల్ బాటిల్ తెచ్చుకొని నెత్తిమీద పోసుకొని భయభ్రాంతులు చేశాడు. ప్రక్కన ఉన్న రైతులు అడ్డుపడి ఆపారు. ఇంతలోనే జరిగిన సంఘటన తాసిల్దార్ దయానంద్ కు తెలియగానే అన్నారం గ్రామం కు చేరుకొని కౌలు రైతుతో మాట్లాడి తిరిగి జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి, ధాన్యపు లారీని వేరొక మిల్లుకు పంపారు. ఏది ఏమైనా ధాన్యపు కొనుగోలు కేంద్రంలో రైతుకు పూర్తిస్థాయిలో కాంటా వేసిన తర్వాత, తిరిగి రైతులను నష్టపరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# బాలయేసు స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

**స్కూల్ యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి**
**జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ గౌడ్**




దేవరుప్పుల, (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రంలోని బాలయేసు స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం ప్రధాన చౌరస్తా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ ముఖ్య అతిధి గా పాల్గొని మాట్లాడుతూ మండల కేంద్రం లో ఉన్న బాలయేసు యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఉన్నంతాధికారులను ఆమె డిమాండ్ చేసారు. స్కూల్ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు అదే విదంగా విద్యార్థుల తల్లిదండ్రులు దగ్గర నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని మండి పడ్డారు. కొడకండ్ల మండలం రాతిరంతండా గ్రామానికి చెందిన ఒక్క చిన్న బాబు బస్సు కింద పడి చనిపోయిన విషయం తెలిసిందే ఆ విషయం తెలిసి ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకత్వం 22/11/2024 నాడు సందర్శించడం జరిగింది. సందర్శించిన విద్యార్థి సంఘ నాయకుల పైన అసభ్యకరంగా మాట్లాడటం ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకత్వం తీవ్రంగా ఖండించారు. అలాగే స్కూల్ బస్సులకి అటెండెంట్ లేకపోవడం వలన ఈ ఘటన చోటు చేసుకుందన్నారు. సరియైన శిక్షణలేని డ్రైవర్లు అనుమతి కి మించి విద్యార్థులను బస్సుల లో పాఠశాల కి తీసుకెళ్తున్నారు. సరైన ప్రమాణాలు పాటించ లేని పాఠశాల బస్సులను సిజ్ చేయాలన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న బాలయేసు స్కూల్ యాజమాన్యం మరియు ప్రయివేట్ స్కూల్ యాజమాన్యాల పై ఉన్నత విద్యాధికారు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని మండల వ్యాప్తంగా ఉన్న ప్రయివేట్ పాఠశాలలో అధికారు తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు .లేని పక్షంలో విద్యార్థుల పక్షణ ప్రజా సంఘాల అద్వర్యం లో ఆందోళనలను ఉధృతం చేస్తామనీ విద్యా శాఖ అధికారులను హెచ్చరించారు సోమవారం రోజున కార్యాచరణ ఏర్పాటు చేస్తాం అని అదే విధంగా రాస్తోరొఖ చేస్తాం అని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో,జిల్లా ఉపాధ్యక్షుడు పొదలలవకుమర్, జిల్లా సహాయ కార్యదర్శి మామిడల రమెష్ యాకన్నరాథోడ్,జిల్లా నాయకులు కీర్తన,ఆర్య,శ్రీనాథ్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు దుప్పట్ల పంపిణీ అన్నం ప్యాకెట్ల పంపిణీ





కాజిపేట్ నవంబర్ 23 నమస్తే హైదరాబాద్ శ్రీ సత్య సాయి బాబా వారి 99 వ జన్మదిన సందర్భంగా సందర్భంగా పేదలకి దుప్పట్లు,, అన్నం ప్యాకెట్లు భోజనం మరియు ఫ్రూట్స్ మేటర్ నేటి హాస్పిటల్ లో ఉన్న పేషంట్లందరికీ పంచడం జరిగినది. శ్రీ సత్యసాయి వెల్ఫేర్ అసోసియేషన్ డీజిల్ కాలనీ ,కాజీపేట మరియు వెల్ విషెస్ మెంబర్స్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ ఎన్ ఆర్ కే రాజుగారు,సిరిపురం వెంకటయ్య, డివి పద్మారావు, ఆంజనేయులు, శంకరయ్య, పార్థసారథి, రమణారావు, గోపాలకృష్ణ కేశవ్, పునీత్, శ్రీనివాస్, రామకృష్ణ, సురేష్, జగన్నాథ రావు, బాలకృష్ణ, యాదగిరి రాజేశ్వరరావు , సదానందం, జమున రాణి, అశోక్ ఫోటోగ్రాఫర్ మరియు ఇతరతులు పాల్గొన్నారు ఇట్లు పి సూర్యరావు సెక్రటరీ.

# శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : యాజమాన్యాల చదువుల ఒత్తిడి, మార్కుల టెన్షన్‌తో విద్యార్థులు వరుసగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. విజయవాడకు చెందిన కౌశిక్ రాఘవ (17) మియాపూర్ లోని కల్వరి టెంపుల్ వద్ద ఉన్న ఓ జూనియర్ కళాశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. శుక్రవారం అర్ధరాత్రి తన హాస్టల్ గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే విద్యార్థిని ఆత్మహత్య విషయాన్ని కాలేజీ యాజమాన్యం గోప్యంగా ఉంచింది. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు. విషయం తెలుసుకున్న విద్యార్థి తల్లిదండ్రులు,బంధువులు శ్రీ చైతన్య కళాశాలకు చేరుకుని నిరసన తెలిపారు. విద్యార్థి మృతి పై విద్యార్థి తల్లి తండ్రులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.
శ్రీ చైతన్య కళాశాలలో విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారని, మానసిక వేధింపుల వల్లే కౌశిక్ రాఘవ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వెంటనే కాలేజీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ దంపతులు



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలం పెద్దమడూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బబ్బు రి శ్రీకాంత్ గౌడ్ దంపతులు యాదగిరి గుట్ట లక్ష్మీనర్సింహ స్వామిని శనివారం సాయంత్రం దర్శించుకున్నారు. ఈసందర్భంగా పూజారులు శ్రీకాంత్ గౌడ్ దంపతులను ఆశీర్వదించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందచేశారు.

## బిసి హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన తహసిల్దార్ ఎం మహిపాల్ రెడ్డి



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)దేవరుప్పుల మండలంలోని చిన్నమడూర్ గ్రామంలో ఉన్న బిసి హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన దేవరుప్పుల మండల తహసీల్దార్ ఎం.మహిపాల్ రెడ్డి.పరిసరాల పరిశుభ్రతను, విద్యార్ధుల ఆరోగ్యాన్ని,వంటగదిని,సిబ్బంది పనితీరు,స్టోర్ రూమ్లను,ఆట స్థలాన్ని,రిజిస్టర్లను పరిశీలించారు.వారి వెంట ఆర్ఐ రాజు,ఆంధ్రయ్య,తదితరులున్నారు.

## ఇల్లు కూల్చారని 50 మంది పై కేసు నమోదు



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్ )దేవరుప్పుల మండలం కామరెడ్డి గూడెం గ్రామానికి చెందిన చింత అబ్బ సాయిలు గత కొంతకాలంగా గ్రామాన్ని వదిలి కరుణాపురంలో ఉంటున్నాడు అతను ఓ కేసులో నిందితుడిగా జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు వచ్చి కర్ణపురం వద్ద కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. అతను సర్వే నిమిత్తం గ్రామానికి రాగ గ్రామంలో అతని కులానికి సంబంధించిన వ్యక్తులు నువ్వు గ్రామం కు రాకూడదు అన్నారు. అందుకు అతను వెళ్ళిపోయినారు తర్వాత రోజు అతని ఇంటిని తన కులానికి చెందిన వ్యక్తులు కూల్చి వేసినారని శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు కామరెడ్డి గూడెంకు చెందిన అతని కులస్తులు 50 మంది పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సృజన కుమార్ తెలిపారు.

## మేయర్ అమర్ సింగ్ గారికి గౌరవ డాక్టరేట్ ప్రధానం



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్ ) :పీర్జాదిగూడ మున్సిపల్ మేయర్ అమర్ సింగ్ గారికి గౌరవ డాక్టరేట్ ను ప్రఖ్యాత హెచ్ ఎస్ సి యూనివర్సిటీ ప్రకటించారుసమాజిక సేవా కార్యక్రమాల్లో విశేష సేవలను గుర్తించి మేయర్ కి ఈ డాక్టరేట్ ను ప్రకటించిన యూనివర్సిటీ .. చిన్న వయస్సులోనే రాజకీయాల్లో రంగప్రవేశం చేసిన అమర్ సింగ్ తనవంతు సామాజిక బాధ్యతగా పేద ప్రజలకు సేవ చేస్తూ వచ్చారుకార్పొరేటర్ గా ఉన్న ఆయన అనతి కాలంలోనే పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా బాధ్యతలు చేపట్టారు.ఇలా పలు రంగాల్లో సేవా కార్యక్రమాలు చేస్తూ, అద్భుత ధైర్య సాహసాలను కనబరుస్తూ మేయర్ గా బాధ్యతలను చేపట్టిన అనంతరం వేగంగా అభివృద్ధి కార్యమాలను చేపడుతున్నారని గత మూస పాలనకు స్వస్తి పలికి ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నారని ఇలాంటి సమయంలో మేయర్ అమర్ సింగ్ సామాజిక సేవలను గుర్తిస్తూ సికింద్రాబాద్ లోని హెచ్ ఎస్ సి యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను అందించారు.ఈ కార్యక్రమం లో డైరెక్టర్ బిషప్ ఆనంద్ కుమార్, సలహాదారు డాక్టర్ రమేష్ గారితోపాటు మరికొంతమంది పాల్గొన్నారు

# అధిక సాంద్రత ప్రత్తి సాగు క్షేత్ర దినోత్సవం

## అధిక సాంద్రత ప్రత్తి సాగు- సుస్థిర దిగుబడులకు సోపానం




దేవర్పుల (నమస్తే హైదరాబాద్) :తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం యాదాద్రి భువనగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో దేవరుప్పుల మండలంలోని అప్పిరెడ్డిపల్లిలో కేంద్రీయ ప్రత్తి పరిశోధన సంస్థ ప్రాజెక్టులో భాగంగా అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి సాగు చేస్తున్న నాగారపు యాకయ్య చేనులో క్షేత్ర దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా.బి.అనిల్ కుమార్,మమత,క్రిస్టల్ కంపెనీ ప్రాజెక్ట్ ఆఫీసర్ సంపత్ కుమార్,దేవరుప్పుల మండల వ్యవసాయ విస్తరణ అధికారి దివ్య, ఏఈఓ నల్ల భాస్కర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య, డీలర్లు విక్రమ్ రెడ్డి, నర్సింగరావు, యంగ్ ప్రొఫెషనల్స్ వేణు, రూపా, విజయ్ కాంత్, దేశ్పాండే స్వచ్ఛంద సంస్థ నుండి నరేష్, ప్రశాంత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు..

## మహాన్యశ్రీ పుట్టినరోజు వేడుకలకు హాజరైన మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎం కన్వేన్షన్ లో శ్రీమతి %డ%శ్రీ పంగ ప్రణయ్ కుమార్ కుమార్తె మహాన్యశ్రీ మొదటి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు బీఆర్ఎస్ నాయకులు మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ,నాయకులు జావీద్ ఖాన్, రమేష్, పంగ రాజు తదితరులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.




# మరాఠా రాజకీయాన్ని మార్చేసిన బీజేపీ..



దేశ రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపబోతోంది మహారాష్ట్ర ఫలితం. మరాఠా రాజకీయాన్ని మార్చేసిన బీజేపీ ఇక స్పీడ్ పెంచబోతోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలపై గట్టిగా గురిపెట్టబోతోంది. వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశగా అడుగులేసేందుకు కమలదళం సిద్ధమవుతోంది. దేశమంతా కాషాయజెండా ఎగరాలన్న బీజేపీ లక్ష్యానికి.. బలం చేకూర్చింది మహారాష్ట్ర ఫలితం. అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుత భారీ మెజార్టీతో గెలుపొందినట్లు కనిపిస్తోంది. బీజేపీ రికార్డులన్నీ బద్దలు కొట్టింది. బీజేపీ 130కి పైగా స్థానాల్లో విజయం సాధిస్తోంది. కాగా షిండే వర్గం 55 సీట్లకు పైగా విజయం సాధిస్తోంది. మహాకూటమిలో భాగస్వామ్య పక్షంగా ఉన్న నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ కూడా ఈ ఎన్నికల్లో భారీ విజయాన్ని అందుకుంటోంది. అజిత్ పవార్ వర్గం కేవలం 53 స్థానాల్లో మాత్రమే పోటీ చేసింది. వీరిలో 41 మంది అభ్యర్థులు విజయం సాధించారు. ఇందులో అతని ప్రియమైన సోదరీమణులు కూడా ఉన్నారు. అజిత్ పవార్ ప్రియతమ సోదరీమణులను ప్రజలు భారీ ఓట్లతో గెలిపించారు.ఎన్నికల ముందు ప్రచారంలో అజిత్ పవార్ చాలాసార్లు లడ్కా బహినే యోజన గురించి ప్రస్తావించారు. అజిత్ పవార్ గ్రూపు నుంచి నలుగురు మహిళా అభ్యర్థులు విజయం సాధించారు. అంటే అజిత్ పవార్ గ్రూపులోని నలుగురు సుందరమైన సోదరీమణులు ప్రజల ఆశీస్సులు పొందారు. ప్రస్తుతం 288 సీట్లున్న మహారాష్ట్రలో బీజేపీ 234 సీట్లు ఆధిక్యంలో ఉండగా, కాంగ్రెస్ 48 స్థానాలు, ఇతరులు 6 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి.అయితే ఈ ఎన్నికల్లో దారుణంగా పడిపోయింది కాంగ్రెస్ పార్టీ బలం. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 44 సీట్లను గెలుచుకున్న హస్తం పార్టీ.. ఈ సారి భారీగా తన సీట్లను కోల్పోయింది. ఆ మేరకు బీజేపీ సీట్ల సంఖ్యలో పెరుగుదల కనిపించింది. కంచుకోటగా భావించిన నియోజకవర్గాల్లో సైతం ఈ ఎన్నికల్లో గల్లంతయింది హస్తం పార్టీ. నాందేడ్ లోక్‌సభతో స్థానంతో పాటు నాందేడ్ నార్త్, సౌత్ స్థానాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఓటమిపాలయింది. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో నాందేడ్ పార్లమెంటు స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వసంత్ చవాన్ విజయం సాధించారు. అయితే అనారోగ్యంతో ఆయన కన్నుమూయడంతో ఆ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమయింది. ఈ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సంతుక్‌రావ్ చేతిలో.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చవన్ రవీంద్ర వసంత్‌రావ్ ఓటమిపాలయ్యారు. మహారాష్ట్రలో 11 జిల్లాలున్న విదర్భ ప్రాంతాన్ని అధికారానికి కీలకంగా భావిస్తారు. ఇక్కడ ఉన్న 62 స్థానాల్లో కొన్నేళ్లుగా బీజేపీ ఆధిక్యాన్ని ప్రదర్శిస్తోంది. అయితే గత పార్లమెంట్ ఎన్నికల్లో ఈ ప్రాంతంలో బీజేపీ తీవ్రంగా దెబ్బతింది. ఫలితంగా మహావికాస్ అఘాడీ 10 మంది ఎంపీలను దక్కించుకొంది. దీంతో ఈ అసెంబ్లీ ఎన్నికల్లోనూ తమదే హవా అనుకుంది. కానీ ప్రచారం మొదలయ్యాక, ఎన్నికల దగ్గర పడ్డాక పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ముఖాముఖీ తలపడ్డ స్థానాల్లో దాదాపు 40 సీట్లలో మహాయుతి విజయం సాధించింది. ఇక్కడి ఓటర్లను ఆకట్టుకొనేందుకు కాంగ్రెస్ చేసిన ప్రచారం అంతగా ఫలితం చూపలేదు. సోయా రైతులకు రూ.7,000 మద్దతు ధర ఇస్తామని చెప్పినా ఫలించలేదు. మరోవైపు మహావికాస్ అఘాడీలో సీట్ల సర్దుబాటు వేళ తలెత్తిన విభేదాలు కూడా ఎన్నికలపై ప్రతికూల ప్రభావం చూపాయి.

# హైదరాబాద్‌లో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ..

సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలనుకునే యువతకు అద్భుతం అవకాశం.. అలాంటి వారి కోసం తెలంగాణలో త్వరలో రిక్రూట్ మెంట్ ర్యాలీ జరగనుంది. తెలంగాణలోని 33 జిల్లాల నుండి సైన్యంలోకి అభ్యర్థులను అగ్నివీరులుగా చేర్చుకోవడానికి ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ నిర్వహించనుంది.. 08 డిసెంబర్ 2024 నుంచి 16 డిసెంబర్ 2024 వరకు రంగారెడ్డి జిల్లాలోని జీఎంసీ బాలయోగి అథ్లెటిక్ స్టేడియం (గచ్చిబౌలి స్టేడియం) లో తెలంగాణ అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ 2024 జరగనుంది.. తెలంగాణ లోని 33 జిల్లాలైన ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, హైదరాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగుళాంబ గద్వాల్, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, కుమురంభీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, మహబూబ్ నగర్, మెదక్, మంచిర్యాల, మేడ్చల్-మల్కాజిగిరి, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి అభ్యర్థులకు అగ్నివీర్ జనరల్ డూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ క్లర్క్ / స్టోర్ కీపర్ అగ్నివీర్ ట్రేడ్స్ మెన్ 10%ష్ట్ర% ఉత్తీర్ణత, అగ్నివీర్ ట్రేడ్స్ మెన్ 8%ష్ట్ర% ఉత్తీర్ణత కేటగిరీలకు ర్యాలీ నిర్వహించనున్నారు. మహిళా మిలిటరీ పోలీస్ (%ఔపీ%) అభ్యర్థులకు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు కేంద్ర పాలిత ప్రాంతం, పుదుచ్చేరి (కరైకల్ %-% యానాం) నుంచి మహిళా మిలిటరీ పోలీస్ (%ఔపీ%) అభ్యర్థులు, ఫిబ్రవరి 12, 2024 నాటి ర్యాలీ నోటిఫికేషన్ ప్రకారం ర్యాలీ సైట్ కి అన్ని డాక్యుమెంట్ లను తీసుకురావాలని ఆర్మీ అధికారులు ప్రకటనలో తెలిపారు. రిక్రూట్ మెంట్ ప్రక్రియ పూర్తిగా ఆటోమేటెడ్, ఫెయిర్, పారదర్శకంగా ఉంటుంది. ఎవరైనా ఉత్తర్ణత సాధించడానికి లేదా నమోదు చేసుకోవడానికి సహాయం చేయగలమని క్లెయిమ్ చేసే మోసపూరిత ట్వీట్లు / మోసగాళ్ల నుంచి అభ్యర్తులు జాగ్రత్త వహించాలి. రిక్రూట్ మెంట్ కార్యాలయం (టెలి నంబర్ 040-27740059, 27740205) నుంచి అన్ని రిక్రూట్ మెంట్ సంబంధిత సందేహాలను అడిగి తెలుసుకోవచ్చు..

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..